క్లుప్తంగా

విద్యపై ప్రీస్కూల్ పిల్లలకు అవగాహన



ప్రీ స్కూల్ పిల్లలకు వారి తల్లులకు అవగాహన కల్పిస్తున్న సెక్టార్ సూపర్‌వైజర్లు

కురుపాం: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న ప్రీస్కూల్ పిల్లలకు విద్యపై బొమ్మల ద్వారా అవగాహన కల్పించడమే జనభాగీ దారి కార్యక్రమం ఉద్దేశమని కురుపాం సెక్టార్ సూపర్‌వైజర్ వీవీ రవణమ్మ అన్నారు. మండలంలోని కురుపాం, గుమ్మ, కాకిలి సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గుమ్మ సెక్టార్ సూపర్‌వైజర్ డి.విజయ్‌గౌరి, కాకిలి సెక్టార్ సూపర్‌వైజర్ శ్రావణి, కురుపాం అంగన్‌వాడీ కార్యకర్త జె.సరోజ, మహిళా పోలీసులు రోజారాణి, పైడిరాజు, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే జైలుశిక్ష



వస్త్ర దుకాణంలో బాల కార్మికులపై ఆరా తీస్తున్న అసిస్టెంట్ లేబర్ కమిషనర్

గుమ్మలక్ష్మీపురం: బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే జైలుశిక్ష తప్పదని పార్వతీపురం మన్యం జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ రామకృష్ణారావు అన్నారు. గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాల్లో గల కిరాణా, వస్త్ర, స్వీట్స్ తదితర దుకాణాలతో పాటు హోటళ్లను బుధవారం ఆయన పరిశీలించి బాల కార్మికులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలను పనిలో పెట్టుకోకూడదని, అలా ఎవరినైనా పనిలో పెట్టుకుంటే రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.20వేల నుంచి రూ.50వేల వరకు జరిమాన కట్టాల్సి వస్తోందని హెచ్చరించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో బాలలను పనిలో పెట్టుకున్నందున ముగ్గురు వ్యాపారులపై కేసులు నమోదు చేశామన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వరరావు, దిశ పోలీస్ కె.రాధ తదితరులు ఉన్నారు.


డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన



మత్స్య జాతులపై బీజెడ్‌సీ విద్యార్థులకు అవగాహన

పాలకొండ రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం బీజెడ్‌సీ విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటన చేశారు. జంతు శాస్త్ర అధ్యాపకులు బి.రాజు నేతృత్వంలో స్థానిక చేపల మార్కెట్‌లో పర్యటించారు. అక్కడ అందుబాటులో ఉన్న వివిధ రకాల మత్స్య జాతులు, వాటి ఆవశ్యకత, శరీర నిర్మాణం, ఆకృతిపై జంతుశాస్త్ర విభాగాధిపతులు అవగాహన కల్పించారు. సముద్రపు చేపలు, మంచినీటి చేపలు, మృదులాస్థి చేపలు, అస్థి చేపలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధ్యాపకులు సమాధానాలు చెప్పి అవగాహన కల్పించారు.

త్వరితగతిన ఎన్‌సీడీసీ సర్వే



మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యం

సీతంపేట: ఎన్‌సీడీసీ (నాన్ కమ్యూనికల్ డీసీజెస్) సర్వే శుక్ర, శని, ఆదివారాల్లో త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ కె.సత్యం ఆదేశించారు. దోనుబాయి, మర్రిపాడు, కుశిమి పీహెచ్‌సీ పరిధిలోని ఏఎన్‌ఎంలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు, వెలుగు మహిళా సంఘాల సహకారం తీసుకోవాలన్నారు. కొండలపై కొన్ని గ్రామాల్లో మొబైల్ సిగ్నల్ సమస్య ఉండడంతో నాలుగైదు గ్రామాలు కలిపి ఒక దగ్గర చేర్చి యాప్‌లో నమోదు చేయాలన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

వీరఘట్టం: మండలంలోని యు.వెంకమ్మపేట, సీఎస్ఆర్ పేట గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు సిద్ధంగా ఉండాలని కోరారు.

రక్తదాతలే ప్రాణదాతలు



రక్తదానం శిబిరం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

పాలకొండ: రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోటదుర్గమ్మ ఆలయం ఆవరణలో మెగా రక్తదానం శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన వీరు మాట్లాడుతూ అత్యంత అవసరమైన సమయాల్లో రక్తం సకాలంలో దొరక్క ప్రాణాలు కోల్పోతున్న వారి కోసం రక్తదానం చేయడం ద్వారా ఆదుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలు ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బందితో పాటు సచివాలయాల సిబ్బంది రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. 137 మంది రక్తదానం చేయడానికి ముందుకు రాగా ఇందులో 117 మంది అర్హత సాధించి రక్తదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.సోమేశ్వరరావు, ఎంపీడీఓ జె.త్రినాథ్, నగర పంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధి చైతన్యకుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగభూషణరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

పాలకొండ: ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న విద్యా కానుక కిట్లను బుధవారం వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి విద్య అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా 2022 – 23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సూర్యనారాయణ, కౌన్సిలర్ కొరికాన గంగునాయుడు, విద్యా కమిటీ చైర్మన్ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జగనన్న విద్యా కానుక అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

రక్తదానంపై అవగాహన ర్యాలీ

జియ్యమ్మవలస: మండలంలోని బిత్రపాడు గ్రామంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ అధికారి దుర్గాభవాని ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి వేరొకరి ప్రాణాలు కాపాడండి అని నినాదాలు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ రక్తదానం గురించి అవగాహన కల్పించారు. బిత్రపాడు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు, కార్యక్రమంలో సర్పంచ్ గుంట్రెడ్డి శ్రీనివాసరావు, ఏఎన్ఎం లీలావతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



బిత్రపాడు ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన

దరఖాస్తుల ఆహ్వానం

సీతంపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ జీవనజ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీన నోటిఫికేషన్ వస్తుందని 19వ తేదీ నుంచి 24 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

21 నుంచి 23 వరకు స్పెషల్ కేటగిరి వారికి వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. 26 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలన్నారు. జూలై 3న సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. వచ్చే నెల 4 నుంచి తరగతులు ప్రారంభమౌతాయని తెలిపారు.

అంధత్వ నివారణే లక్ష్యంగా నేత్ర వైద్యశిబిరాలు

సీతానగరం: గ్రామాల్లో కంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సీతానగరం ఎంపీటీసీ బి.కుసుమ కోరారు. ఈ మేరకు బుధవారం పెదభోగిలి పంచాయతీ అప్పయ్యపేటలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు వైద్యుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కుసుమ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వ నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిపుణులతో ఉచితవైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం, కంటిశస్త్రచికిత్స చేయించడం, అవసరమైన వారికి కంటి అద్దాలు సమకూరుస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా నిర్వహించిన కంటి పరీక్షలలో ముగ్గురికి శస్త్రచికిత్సలు చేయాల్సి ఉందని వైద్యులు నిర్ధారించారని, 16 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించినట్లు తెలియజేశారని చెప్పారు. అలాగే పాఠశాలల్లో చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు చేయడం ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పెదభోగిలి సచివాలయ కన్వీనర్ బి.సూర్యనారాయణ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమం



మహిళలకు పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

– ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

కొమరాడ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని పాలేం సచివాలయం పరిధిలో పాలేం, కుంబికోట తదితర గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన పోడు పట్టాలు అందజేసి వాటికి రైతు భరోసా అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాలు అమల్లో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షమ పథకాలు అందుతున్నాయన్నారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి మండల పార్టీ కన్వీనర్ డి.జనార్దనరావు, సీనియర్ నాయకులు డాక్టర్ శెట్టి మధుసూదనరావు, సివిని పీఏసీఎస్ అధ్యక్షుడు పప్పల గోపాలకృష్ణ, సర్పంచ్ తాడింగి కంచమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు తాడింగి సోములు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

- జగనన్న ఆణిముత్యాలుకు సన్మానం
- జిల్లా టాపర్‌కు రూ.50వేలు, నియోజక వర్గ టాపర్‌కు రూ.15వేలు
- మెరిట్ సర్టిఫికెట్, జ్ఞాపిక అందించేందుకు ఏర్పాట్లు
- నేడు నియోజకవర్గం, 17న జిల్లా టాపర్లకు సత్కారం



పార్వతీపురంటౌన్: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కార్పొరేట్ స్థాయిలో వసతులు, ఇంగ్లీషు మీడియం చదువులు, నాడు–నేడులో పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, విద్యా దీవెన, వసతిదీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలు అమలు చేస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వ బడుల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా, నియోజకవర్గస్థాయిలతో పాటు ఆయా యాజమాన్యాల వారీగా టాపర్లకు బహుమతులు అందించనున్నారు. ఈ మేరకు జిల్లాలో నియోజకవర్గం, జిల్లా స్థాయిలో 16 మందిని ఎంపిక చేశారు. నేడు నియోజకవర్గ స్థాయి, 17న జిల్లా స్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో టాపర్లకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నారు.

'జాబితాలు సిద్ధం..

జిల్లా విద్యాశాఖ అధికారులు మొదటి మూడు స్థానాలో నిలిచిన వారి జాబితాలను సిద్ధం చేశారు. వారికి బహుమతి, మెరిట్ సర్టిఫికెట్, జ్ఞాపికను అందించనున్నారు. అలాగే ప్రతిభ కనబర్చిన విద్యార్థుల తల్లిదండ్రులను, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను కూడా సత్కరిస్తారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను మరింత ప్రోత్సాహించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ తరహా విధానాలు పిల్లల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకొస్తాయని, వారిలో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అంటున్నారు.

ప్రోత్సాహకాలు ఇలా..

జిల్లాలో నియోజకవర్గాల వారీగా అత్యధిక మార్కులు సాధించిన మొదటి, రెండు, మూడో ర్యాంకు సాధించిన వారికి రూ.15 వేలు, రూ.10వేలు, రూ.5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకర్‌కు రూ.50 వేలు, రెండో ర్యాంకర్‌కు రూ.30 వేలు, మూడో ర్యాంకర్‌కు రూ.10 వేలు నగదు ప్రోత్సాహకం అందించనున్నారు.

జిల్లాలో ప్రోత్సాహకాలు ఇలా..

మండలం	విద్యార్థి	మార్కులు	ప్రోత్సాహకం (రూ.)
కురుపాం	కర్రి తనుశ్రీ	585	15,000
జియ్యమ్మవలస	బడే శివకేశవనాయుడు	581	10,000
జియ్యమ్మవలస	నల్లా వెంకటనాయుడు	577	5000
పాలకొండ	హేమలత పాడి	587	15,000
పాలకొండ	దూడి అప్పారావు	586	10,000
వీరఘట్టం	వంజరాపు రాంబాబు	578	5,000
బలిజిపేట	డి. ఉమామహేశ్వరి	582	15,000
పార్వతీపురం	అక్కేన జోత్స్న	582	15,000
పార్వతీపురం	జనగం గాయత్రి	582	15,000
బలిజిపేట	ఎస్.ఉమామహేశ్వరి	581	10,000
బలిజిపేట	జి. స్రవంతి	580	5,000
పార్వతీపురం	పి.ఉమామహేశ్వరరావు	580	5,000
బలిజిపేట	కర్రి తిరుపతి	580	5,000
సాలూరు	కర్రి గౌరీశంకరరావు	585	15,000
సాలూరు	టి. రామకృష్ణారావు	581	10,000
సాలూరు	పి. వెంకట్రావు	578	5,000

శుభ పరిణామం



ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం శుభ పరిణామం. దీని వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం మరింత పెరుగుతుంది. రాష్ట్ర, జిల్లా, నియోకవర్గ స్థాయిలో ర్యాంకులు సాధించాలనే తపన కలుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నత స్థానాలు అందిరోహించే అవకాశం దొరుకుతుంది.

– ఎస్. ప్రేమ్‌కుమార్,
డీఈఓ, పార్వతీపురం మన్యం జిల్లా

గిరిజనులకు చీరల పంపిణీ



గిరిజనులకు చీరలు పంపిణీ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి

కురుపాం: మండలంలోని బియ్యాలవలస పంచాయతీ గొందిలోవ గిరిజన గ్రామంలో 40 మంది గిరిజనులకు పార్వతీపురం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కె.కృష్ణమూర్తి బుధవారం వారి గ్రామానికి వెళ్లి వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చీరలు, తువ్వాళ్లు, లుంగీలు, స్టీలు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చినటువంటి జీతంలో ఎంతో కొంత పేదలకు సాయం చేయడమే తృప్తిగా ఉంటుందని నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానన్నారు. అనంతరం గ్రామస్తులు ఆయనకు సన్మానించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు రాగాల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు బిడ్డిక వెంకటరావు, బిడ్డిక రమేష్, రాజు, రాము పాల్గొన్నారు.

రైతు చెంతకే వరి విత్తనాలు



వరి విత్తనాలు అందజేస్తున్న ఎంపీటీసీ చంద్రశేఖర్

భామిని: మండలంలోని బాలేరు రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ వరి విత్తనాలు అమ్మకాన్ని ఎంపీటీసీ కొత్తకోట చంద్రశేఖర్, సర్పంచ్ జామి ప్రభాకర్‌లు బుధవారం ప్రారంభించారు. రైతుల అవసరాలకు తగ్గట్లు ప్రభుత్వం నేరుగా ఆర్‌బీకేలకే విత్తనాలు అందిస్తుందని వివరించారు. పండించిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు ఎరువులు, పురుగు మందులు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ సహాయకురాలు జ్యోతి, రైతులు ఉన్నారు.

దిశ యాప్‌పై అవగాహన అవసరం



గుమ్మలక్ష్మీపురం: డిగ్రీ కళాశాల వద్ద దిశ యాప్‌ను రిజిస్ట్రేషన్ చేయిస్తున్న ఏఎస్‌ఐ



పాలకొండ రూరల్: దిశ యాప్ అనుసంధానం చేసి చూపిస్తున్న విద్యార్థినులు, డీఎస్పీ తదితరులు



భామిని: దిశ యాప్‌పై వివరిస్తున్న ఎస్‌ఐ

పాలకొండ: మహిళలు దిశ యాప్‌పై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మహిళా పోలీసుల ఆధ్వర్యంలో దిశ యాప్‌పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. ఈ యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని ఎల్విన్‌పేట పోలీసులు దిశ యాప్‌పై బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయానికి చెందిన ఎంఎస్‌పీలతో కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ, జూనియర్ కళాశాలల వసతిగృహంతో పాటు గుమ్మలక్ష్మీపురం వారపు సంత ప్రదేశం వద్దకు వెళ్లి విద్యార్థినిలు, మహిళలకు చెందిన మొబైల్ ఫోన్ల వద్ద దిశ యాప్‌ను రిజిస్ట్రేషన్ (డౌన్ లోడ్) చేయించారు. మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన దిశయాప్ ఎంతగానో దోహదపడుతుందని, ప్రతీ ఒక్కరూ దిశ యాప్‌ను మొబైల్ ఫోన్లలో కలిగి ఉండాలని ఎస్‌ఐ షన్ముఖరావు తెలిపారు.

పాలకొండ రూరల్: దిశ యాప్‌తో మహిళలకు నిరంతర రక్షణ కలుగుతుందని జిల్లా దిశ డీఎస్పీ హర్షిత అన్నారు. ఉమెన్ ఎన్‌ఫోర్సుమెంట్ సెల్ ఆధ్వర్యంలో పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పెషల్ డ్రైవ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. ప్రతీ విద్యార్థిని తమ సెల్‌ఫోన్‌నందు యాప్‌ను అనుసంధానం చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు, సీఐ మురళీధర్, ఎస్‌ఐలు బి.శివప్రసాద్, లావణ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున విద్యార్థినుల సెల్‌ఫోన్లలో యాప్‌ను అనుసంధానం చేయించారు.

భామిని: దిశ యాప్‌తో మహిళలకు పూర్తి రక్షణ కలుగుతుందని బత్తిలి ఎస్‌ఐ యతిరాజుల అమ్మనరావు అన్నారు. మండల కేంద్రంలో దిశ యాప్ స్పెషల్ డ్రైవ్‌ను బుధవారం నిర్వహించి, యాప్‌తో కలిగే ప్రయోజనాలను వివరించారు. మహిళా పోలీసు చందన పట్నాయిక్ ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థినులు మొబైల్‌లో దిశ యాప్‌ను లోడ్ చేశారు.

ఇంటింటికీ కుళాయిలతో తాగునీరు



పథకం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న డైరెక్టర్ కృష్ణారావు, నాయకులు

భామిని: ప్రతీ ఇంటికి కుళాయిలతో తాగునీరు అందివ్వడమే జలజీవన్ మిషన్ పథకం అమలు చేస్తున్నట్టు మండల జేసీఎస్ కో ఆర్డినేటర్ కె.చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ గెల్లంకి రమేష్, డైరెక్టర్ కాగితాపల్లి కృష్ణారావు అన్నారు. లోవగూడలో రూ.8లక్షల జేజేఎం నిధులతో జలజీవన్ పథకం నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు బుధవారం ప్రారంభించారు. ప్రతీ గిరిజన ఇంటికి కుళాయిలతో నీరు సరఫరా చేయనున్నట్టు వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వలరౌతు సింహాద్రి, వలరౌతు రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్‌సీని సందర్శించిన డీఈఓ



జేవీకే కిట్లు పరిశీలిస్తున్న డీఈఓ ప్రేమ్‌కుమార్

సీతంపేట: స్థానిక ఎంఆర్‌సీని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జేవీకే ఫోర్‌లో భాగంగా షూస్, బ్యాగులను పరిశీలించారు. మండలానికి ఎన్ని కిట్లు వచ్చాయి? తదితర వివరాలు తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థికి జగనన్న విద్యాకిట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జేవీకే కిట్ల అందజేత

భామిని: మండలంలోని బిల్లుమడ కాలనీ, చిన్నదిమిలి ఎంపీపీ స్కూళ్లలో జగనన్న విద్యాకానుక కిట్లను ఎంపీటీసీ బూస, బాలకృష్ణ, సర్పంచ్ లోతుగెడ్డ రవికుమార్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిగడాన రాజు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్లు, హెచ్‌ఎంలు సూర్యారావు, ఆనందరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిన్నదిమిలిలో జేవీకే కిట్లు అందజేస్తున్న సర్పంచ్ రవికుమార్